## 143వ అధ్యాయం

## ١٤٣ ـ بَابُ اسْتِحْبابِ الْمُصَافَحَةِ عِنْدَ اللِّقَاءِ وبَشَاشَةِ الْوَجْهِ وتَقْبِيلِ يَدِ الرَّجُلِ الصَّالحِ، وتَقْبِيلِ وَلَدِهِ شَفَقَةً، وَمُعَانقَةِ الْقَادِمِ مِنْ سَفَرٍ، وَكَرَاهِيَةِ الانْحِنَاءِ

## పరస్పరం కలుసుకున్నప్పుడు కరచాలనం చేసుకోవటం, నగుమోముతో పలకరించటం, మంచి వ్యక్తుల చేతుల్ని ముద్దాడటం, తమ పిల్లల్ని ఆప్యాయంగా ముద్దాడటం, ప్రయాణం నుండి తిరిగొచ్చిన వారిని ఆలింగనం చేసుకోవటం లాంటి పనులు అభిలషణీయమైనవి, ఇతరుల్ని కలుసుకున్నప్పుడు వారి ముందు ఒంగటం అవాంఛనీయం

٨٨٥ ـ عن أبي الخَطَّابِ قَتَادَةَ قال: قلتُ لأنسٍ: أكانتِ المُصَافَحَةُ في أَصْحَابِ رسولِ الله ﷺ؟ قال: نَعَمْ. رواه البخاري.

885. హజ్రత్ అబుల్ ఖత్తాబ్ ఖతాదా (రహ్మలై) కథనం : నేను అనస్ (రజి)ని 'దైవప్రవక్త సహచరుల్లో కరచాలనం చేసుకునే ఆచారం ఉండేదా?' అని అడిగాను. దానికాయన ఉండేదని సమాధానమిచ్చారు. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

కరచాలనాన్ని అరబీ భాషలో 'ముసాఫహా' అంటారు. ఈ పదం 'ముఫాఅలా'కు సమతుల్య పదం. కనుక దాని ప్రకారం ముసాఫహా అంటే ఒకని అరచేతిని మరొకతని అరచేత్తో కలపటం. ముసాఫహా ఒకే చేత్తో చేయాలని ఆ పదమే చెబుతోంది. దైవప్రవక్త (సల్లం) విధానం కూడా అదే.

٨٨٦ ـ وعن أنسٍ رضي الله عنه قال: لمَّا جَاءَ أَهْلُ الْيَمَنِ قال رسولُ اللهِ ﷺ: «قَدْ جَاءَكُمْ أَهْلُ الْيَمَنِ، وَهُمْ أَوَّلُ مَنْ جَاءَ بِالْمُصَافَحَةِ» رواه أبو داود بإسنادٍ صحيح.

886. హజ్రత్ అనస్ (రజి) కథనం : యమన్‌వాసులు వచ్చినప్పుడు దైవప్రవక్త (సల్లం) తన అనుచరులతో, "మీ దగ్గరకు యమన్ వాసులు వచ్చారు. మొట్టమొదటగా కరచాలనం చేసే పద్ధతిని మీ దగ్గరకు తీసుకువచ్చింది వీరే!" అని అన్నారు.

(అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు)

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

యమన్‌లో కరచాలనం చేసుకునే ఆచారం ఉండేది. అక్కణ్ణుంచి కొంతమంది మదీనాకు వచ్చినప్పుడు దైవప్రవక్త (సల్లం) సమక్షంలో తమ ఆనవాయితీ ప్రకారం పరస్పరం కరచాలనం చేసుకోసాగారు. దైవప్రవక్త (సల్లం)కు వారి ఆచారం నచ్చింది. ఆయన ముస్లింలు కూడా దాన్ని ఆచరించాలని ఆదేశించారు. ప్రపంచంలో మంచి అనేది ఎక్కడున్నా ఇస్లాం ధర్మం దాన్ని గ్రహిస్తుందని, దానికి విరుద్ధంగా రవ్వంత చెడుని కూడా తీవ్రంగా ఖండిస్తుందని ఈ హదీసు చాటిచెబుతోంది.

٨٨٧ ـ وعن البَرَاءِ رضي الله عنه قال: قالَ رسولُ اللهِ ﷺ: «مَا مِنْ مُسْلِمَيْنِ يَلْتَقِيَانِ فَيَتَصَافَحَانِ إلَّا غُفِرَ لَهُمَا قَبْلَ أَنْ يَفْتَرِقَا» رواه أبو داود.

887. హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఏ ఇద్దరు ముస్లింలయినా కలుసుకొని కరచాలనం చేసుకుంటే, వారు పరస్పరం విడిపోక ముందే వారిరువురిని మన్నించటం జరుగుతుంది. (అబూ దావూద్)

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)*

٨٨٨ ـ وعن أنسٍ رضي الله عنه قال: قالَ رَجُلٌ: يا رسولَ اللهِ! الرَّجُلُ مِنَّا يَلْقَى أَخَاهُ أَوْ صَدِيقَهُ، أَيَنْحَنِي لَهُ؟ قال:

888. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! మాలో ఎవరయినా తమ సోదరుణ్ణిగాని, మిత్రుణ్ణిగాని కలుసు

«لا» قال: أَفَيَلْتَزِمُهُ وَيُقَبِّلُهُ؟ قال: «لا» قال: فَيَأْخُذُ بِيَدِهِ وَيُصَافِحُهُ؟ قال: «نَعَمْ». رواه الترمذي وقال: حديث حسن.

కున్నప్పుడు అతని ముందు ఒంగ వచ్చా?" అని అడిగాడు. దానికి దైవ ప్రవక్త (సల్లం) ఒంగకూడదని సమాధాన మిచ్చారు. "మరి అతన్ని కౌగిలించు కోవటంగాని, చుంబించటం గాని చేయ వచ్చా?" అని అడిగాడా వ్యక్తి. 'అది కూడా చేయకూడదు' అని సమాధాన మిచ్చారు దైవప్రవక్త (సల్లం). "అతని చేయిపట్టుకొని కరచాలనమయినా చేయవచ్చా?" ఆ వ్యక్తి మళ్ళీ అడిగాడు. అందుకాయన సమాధానమిస్తూ "అది చేయవచ్చు" అన్నారు. *(తిర్మిజీ - హసన్)*

*(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)*

## ముఖ్యాంశాలు

ఇతరుల్ని కలుసుకున్నప్పుడు వారికి ఒంగి మరీ సలాములు చెప్పటం, వారి ముందు మోకరిల్లటం, పాదాభివందనం చేయటం ధర్మవిరుద్ధమైన చేష్టలని పై హదీసు ద్వారా బోధపడుతోంది. కొంతమంది ఈ హదీసు భావం రుకూ లాగా వంగకూడదని, ఎదుటి వ్యక్తి గౌరవార్థం కాస్తంత వంగటంలో తప్పులేదని అంటారు. కానీ ఇవన్నీ నిరాధారమైన మాటలు. హదీసులో అసలు ఒంగటమే వారించబడిందన్న విషయం గమనార్హం.

రెండో విషయం : కరచాలనం ఒంటి చేత్తో చేయాలన్న దానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం. ఇందులో చూచాయగా కరచాలనం చేసే పద్ధతి వివరించబడింది. పృచ్ఛకుడు చేయిపట్టుకొని కరచాలనం చేయవచ్చా? అని అడిగాడు గాని చేతులు పట్టుకొని చేయవచ్చా? అని అడగలేదు. దైవప్రవక్త (సల్లం) కూడా అతను చెప్పిన ప్రకారం కరచాలనం చేసుకోవటానికి అనుమతినిచ్చారు. దీన్నిబట్టి ఒంటి చేత్తో కరచాలనం చేయటం మస్నూన్ పద్ధతి అని తేటతెల్లమవుతోంది.

٨٨٩ ـ وعن صَفْوَانَ بن عَسَّالٍ رضي الله عنه قال: قال يَهُودِيٌّ لِصَاحِبِهِ: اذْهَبْ بِنَا إِلى هذا النَّبِيِّ، فَأَتَيَا

889. హజ్రత్ సఫ్వాన్ బిన్ అస్సాల్ (రజి) కథనం : ఒకసారి ఓ యూదుడు తన యూద మిత్రునితో మాట్లాడుతూ, "మనిద్దరం ఆ ప్రవక్త దగ్గరికి వెళదాం పద" అన్నాడు. ఆ తర్వాత వారిరువురూ

رسولَ الله ﷺ، فَسَأَلاهُ عَنْ تِسْعِ آيَاتٍ بَيِّنَاتٍ؛ فَذَكَرَ الحَدِيث إلى قوله: فَقَبَّلا يَدَهُ وَرِجْلَهُ، وقالا: نَشْهَدُ أنَّكَ نَبِيٌّ. رواه الترمذي وغيره بأسانيد صحيحة.

బయలుదేరి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, ఆయన్ని తొమ్మిది స్పష్టమైన సూచనల గురించి అడిగారు. (ఉల్లేఖకుడు మొత్తం హదీసుని వివరించాడు. దాని చివర్లో ఇలా ఉంది:) వారిరువురూ దైవప్రవక్త చేతిని, కాలిని ముద్దాడి, "తమరు నిజంగా దైవప్రవక్త అని మేము ధృవీకరిస్తున్నాం" అన్నారు.

(తిర్మిజీ తదితరులు దీన్ని ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీశారు)

*(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు - సుననె నసాయిలోని విహార ప్రకరణం)*

**ముఖ్యాంశాలు**

ఈ హదీసు తిర్మిజీ, నసాయి, ఇబ్నెమాజా మూడు గ్రంథాల్లోనూ పొందుపరచబడి ఉంది. అయితే మూడింటి ఆధారాలూ ఒక్కటేనన్న విషయం కూడా గమనార్హం. ఈ హదీసుకు సంబంధించిన ఆధారాల్లో అబ్దుల్లాహ్ బిన్ సలమా మురాదీ అనే వ్యక్తి ఉన్నాడు. హదీసు పరిశోధకులు ఇతన్ని బలహీన ఉల్లేఖకునిగా ఖరారు చేశారు. అందుకే ప్రముఖ ఆధునిక హదీసువేత్త షేఖ్ అల్‌బానీ (రహ్మాలై) ఈ హదీసుని బలహీనమైన హదీసుల జాబితాలో పొందుపరిచారు.

٨٩٠ - وعن ابنِ عمرَ رضي الله عنهما قصةٌ قال فيها: فَدَنَوْنَا مِنَ النَّبِيِّ ﷺ فقبَّلْنَا يَدَهُ. رواه أبو داود.

890. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఒక వృత్తాంతాన్ని వివరిస్తూ ఇలా అన్నారు : మేము దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి ఆయన చేతిని ముద్దాడాము.

(అబూ దావూద్)

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)*

**ముఖ్యాంశాలు**

ఈ హదీసుకు సంబంధించిన ఆధారాల్లో యజీద్ బిన్ అబూ జియాద్ హాషీమ్ అనే వ్యక్తి ఉన్నాడు. ఈయన కూడా బలహీనమైన ఉల్లేఖకుడే. అందుకే షేఖ్ అల్‌బానీ (రహ్మాలై) ఈ హదీసుని కూడా బలహీనమైన హదీసుల జాబితాలో పొందుపరచారు. అయితే ఈ అధ్యాయానికి సంబంధించిన ఇతర అనేక హదీసులు దైవప్రవక్త సహచరులు కొన్ని సందర్భాల్లో

ఆయన చేతిని ముద్దాడారన్న విషయాన్ని సమర్థిస్తున్నాయి. కనుక మహాత్ముల, దైవభక్తి పరాయణులైన పండితుల చేతుల్ని అప్పుడప్పుడూ ముద్దాడుతూ ఉండటంలో తప్పులేదు. అయితే దాన్ని ఆచారంగా చేసుకోకూడదు.

٨٩١ ـ وعن عائشةَ رضي الله عنها قالت: قَدِمَ زَيْدُ بنُ حَارِثَةَ المَدِينَةَ ورسولُ الله ﷺ في بَيْتي، فأتَاهُ فقَرَعَ البَابَ، فقَامَ إليهِ النبيُّ ﷺ يَجُرُّ ثَوبَهُ، فاعْتَنَقَهُ وَقَبَّلَه. رواه الترمذي وقال: حديث حسن.

891. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : హజ్రత్ జైద్ బిన్ హారిసా (రజి) మదీనా నగరానికి వచ్చినప్పుడు దైవప్రవక్త (సల్లం) నా ఇంట్లోనే ఉన్నారు. జైద్ మా ఇంటికొచ్చి తలుపు తట్టారు. (వచ్చింది జైద్ బిన్ హారిసా అని తెలియగానే) దైవప్రవక్త (సల్లం) పట్టరాని సంతోషంతో తన అంగవస్త్రాన్ని ఈడ్చు కుంటూ ఎదురెళ్ళి ఆయన్ని ఆలింగనం చేసుకొని చుంబించారు. *(తిర్మిజీ - హసన్)*

*(సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)*

## ముఖ్యాంశాలు

షేఖ్ అల్ బానీ గారు ఈ హదీసుని బలహీనకోవకు చెందిన హదీసుగా నిర్ధారించారు. ఈ హదీసు పరంపరలో ముహమ్మద్ బిన్ ఇస్హాఖ్ అనే ఒకతనున్నాడు. ఇతను తద్లీస్ చేస్తాడని ప్రతీతి. ఇతనే గాకుండా బలహీనకోవకు చెందిన ఉల్లేఖకులు ఇంకా ఇద్దరు ఈ హదీసు ఆధారాల్లో ఉన్నారు.

ఏమైనప్పటికీ 'చుంబనా'నికి సంబంధించిన ఉల్లేఖనాలన్నీ కూడా హదీసు పరిశోధకులు, హదీసువేత్తల దృష్టిలో బలహీనమైనవిగా భావింపబడుతున్నాయి. కనుక పరస్పరం కలుసుకున్నప్పుడు కేవలం ఒంటిచేత్తో కరచాలనం చేసుకుంటే చాలు. వీలైతే ఆలింగనం కూడా చేసుకోవచ్చు. కొంతమంది పండితులు ఆలింగనాన్ని అభిలషణీయమైన ఆచరణగా భావిస్తారు.

٨٩٢ ـ وعن أبي ذرٍّ رضي الله عنه قال: قال لي رسولُ الله ﷺ: «لا تَحقِرَنَّ مِنَ المَعْرُوفِ شَيْئاً، وَلَوْ أنْ تَلْقَى أخَاكَ بِوَجْهٍ طَلِيقٍ» رواه مسلم.

892. దైవప్రవక్త (సల్లం) తనకు ఈ విధంగా ఉపదేశించారని హజ్రత్ అబూ జర్ర్ (రజి) తెలియజేశారు : "ఏ మంచి పనినీ అల్పమైనదిగా తలపోయకు. ఆఖరికి నీ సోదరుణ్ణి నగుమోముతో పలకరించటాన్నయినా సరే. *(ముస్లిం)*

٨٩٣ ـ وعن أبي هريرةَ رضي الله عنه قال: قبَّلَ النبيُّ ﷺ الحسنَ بْنَ عَليٍّ رضي الله عنهما، فقال الأَقْرَعُ بنُ حَابسٍ: إنَّ لي عَشَرَةً مِنَ الْوَلَدِ مَا قَبَّلْتُ مِنْهُمْ أَحَداً. فقالَ رسولُ اللهِ ﷺ: «مَنْ لا يَرْحَمْ لا يُرْحَمْ!» متفقٌ عليه.

893. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) (తన మనుమడయిన) హసన్‌ను ముద్దాడు తుండగా, అఖ్రా బిన్ హాబిస్ అనే వ్యక్తి అది చూసి ఆశ్చర్యపోతూ, "నాకు పదిమంది పిల్లలున్నారు. కాని నేను ఇప్పటివరకు వారిలో ఎవర్నీ ముద్దాడి ఎరుగను" అన్నాడు. అందుకాయన, "ఇతరుల మీద దయజూపని వ్యక్తి దయాదాక్షిణ్యాలకు పాత్రుడు కాజాలడు" అని అన్నారు.

*(బుఖారీ - ముస్లిం)*